# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 353 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.26.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆద్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





# ఖమ్మం జిల్లాలో నూతన కలెక్టరేట్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన టీఎన్జీవోస్ జిల్లా నాయకులు

## జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వరరావు











**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం : పి జి ఓ టి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో ఖమ్మం లో టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్యోగులకు రావలసిన రాయితీలు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం జరిగిన టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మరియు టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి రావలసిన రాయితీలు, పీఎఫ్ లు జిపిఎఫ్లు డిఏలు ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేసి ఉ ద్యోగుల ఉద్యోగులను ఆదుకోవాలని వారు ఈ సమావేశంలో సూచించారు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి రావాల్సిన జీతాలను వెంటనే రిలీజ్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా రాష్ట్ర అధ్యక్షులు కోరినారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వహిస్తూ వారికి రావలసిన రైతులు రాకుండా అన్యాయం చేస్తున్నందుకు నిరసనగా ఈరోజు ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు వేలాది బైకులు ర్యాలీతో నిర్వహించి ఈ యొక్క నిరసనను తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల వారికి రావాల్సిన రైతన్న విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని ఈ సమావేశంలో అన్ని సంఘాలు నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు తెలియజేసినారు డిమాండ్ చేసినారు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర టీజీవో అధ్యక్షులు మరియు టీఎన్జీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మరియు మార్గం జగదీశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు, ఈ ర్యాలీలో వివిధ సంఘాల



జిల్లా అధ్యక్షులు టి జీవో జిల్లా అధ్యక్షులు కష్టాల సత్యనారాయణ హెచ్ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు రుక్మారావు మరియు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి శ్రీ శ్రీ సర్కిల్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు జెడ్పీ సెంటర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్టాచు పూలమాలలతో నివాళులర్పించి స్థానిక స్థానిక టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వారి డిమాండ్లను వారికి రావలసిన డిఏలను పిఎఫ్లను విడుదల చేసి ఉద్యోగులకు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర టీజీవో టీఎన్జీవో అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు ఈ సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ జిల్లా వసతి గృహాల అధ్యక్షులు రుక్మారావు సెక్రటరీ మోదుగు వేలాద్రి, వెంకట్ రెడ్డి సునీల్ రెడ్డి శ్రీనివాసరావు

## ఇస్రో మాజీ చైర్మన్ కె.కస్తూరిరంగన్ (84) కన్నుమూత.



**బెంగళూరు నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

బెంగళూరులోని తన నివాసంలో ఉదయం తుదిశ్వాస. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్?గా ఉన్న కస్తూరిరంగన్. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన కస్తూరిరంగన్ 2020 జాతీయ విద్యావిధానం రూపకల్పన కమిటీ ఛైర్మన్?గా కస్తూరిరంగన్ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పనిచేసిన కస్తూరిరంగన్. 2003-2009 మధ్య రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కస్తూరిరంగన్. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్న కస్తూరిరంగన్.

# ఉగ్రవాది ఆసిఫ్ ఖాన్ ఇంటిని పేల్చేసిన ఘటనలో ట్విస్ట్



**ఢిల్లీ, ఏప్రిల్ 25,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

భారత్ జవాన్‌లను చంపేందుకు టెర్రరిస్ట్ ఆసిఫ్ మాస్టర్ ప్లాన్ జవాన్‌లను చంపేందుకు తన ఇంట్లోనే ఐ ఈ డి బాంబ్ ను అమర్చిన లష్కరే ఉగ్రవాది ఆసిఫ్ షేక్ తన ఇంటి సమాచారం లీకయ్యేలా చేసిన ఆసిఫ్ ఆసిఫ్ ఇంటిని రౌండప్ చేసిన భద్రతా బలగాలు కిచెన్ బయట ఐ ఈ డి ని అమర్చిన ఉగ్రవాది ఆసిఫ్ షేక్ నల్లరంగు ఐ ఈ డి బాక్స్, వైర్లు గుర్తించి వెంటనే బయటకు వచ్చిన భద్రతా బలగాలు కొన్నిక్షణాల్లోనే భారీ శబ్దంతో పేలిపోయిన ఆసిఫ్ షేక్ ఇల్లు పేలుడు నుంచి తృటిలో తప్పించుకున్న భద్రతా బలగాలు

# ఎం ఎస్ పి ఎల్. క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక ప్రభుత్వ క్రీడా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్ళ వెంకటేష్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న మక్తల్ సూపర్ ప్రీమియం లీగ్ క్రీకెట్ టౌర్నమెంట్ ను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్, కావలి శ్రీహరి, లక్ష్మణ్ సింగ్, విఘ్నేష్, వాకిటి శ్యామ్, కల్లూరి హన్మంతు,బోయ వెంకటేష్, నాగరాజ్,రాజేందర్,శాలం, రహీం పటేల్, వాకిటి భాస్కర్, వర్కూరు అంజి, కావలి తాయప్పా,శంశోద్దీన్, కావలి ఆంజనేయులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య





**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల తుపాకీ తూటాలకు బలైన 28 మంది అమరులైన వారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్రునివాళి అర్పించి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలని,దేశ ఐక్యత వర్ధిల్లాలని, అవసరమైతే దేశం కోసం మేము సైతం యుద్ధానికి సిద్ధమంటూ..టెర్రరిజాన్ని అంతం చేయాలని నినదిస్తూ.. ఆవాజ్ కో హం ఏక్ హై .. హిందూ,ముస్లిం,క్రిస్టియన్, భాయ్ భాయ్, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ 3 టౌన్ సెంటర్లో మానవహారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,పట్టణ మండల నాయకులు పాల్గొనగా ముస్లిం మైనార్టీ జేఏసీ నాయకులు, సిపిఐ ఇతర ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాల పెద్దలు, యువజన మహిళా కార్మిక సంఘాల నాయకులు పాల్గొని శిబిరాన్ని సందర్శించి అమరులకు నివాళు లర్పించి మద్దతును తెలియజేశారు.

# ఏప్రిల్ 27లోగా తెలంగాణలో ఉన్న పాకిస్థానీయులు వెళ్లిపోవాలి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరమైన చర్యలు తప్పవని పాకిస్థానీయులను హెచ్చరించిన డీజీపీ జితేందర్ ఇప్పటికే ఉన్న అన్ని వీసాలు ఏప్రిల్ 27 నుండి రద్దు చేయబడతాయని.. మెడికల్ వీసాలు మాత్రం ఏప్రిల్ 29 వరకు చెల్లుబాటు అవుతాయని తెలిపిన డీజీపీ జితేందర్

# కర్రెగుట్టల ఆపరేషన్‌ను నిలిపేయండి మావోల లేఖ




**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

ఎంత ప్రేమగా చెబుతారుఏప్రిల్ 25 తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కరెగుట్టల వద్ద జరుగుతున్న ఆపరేషన్ కగార్‌పై వెంటనే ఆపేయాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రెస్‌నోట్ విడుదల అయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని లేఖలో మావోలు వినతి చేశారు. తెలంగాణ సరిహద్దులో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని మావోయిస్టులు కోరారు.

కాగా.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం ఆపరేషన్ కొనసాగుతోంది. గతంలో కూడా రెండు రెండు, మూడు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. శాంతి చర్చలకు అవకాశం ఇవ్వాలని ఆపరేషన్స్‌ను వెంటనే నిలిపివేయాలని లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని, శాంతి చర్చలకు ముందుకు రావాలని వినతి చేస్తూ మావోయిస్టు పార్టీ ఓ లేఖను విడుదల చేసింది. మావోయిస్టు బస్తర్ ఇన్‌చార్జ్ రూపేష్ పేరుతోనే ఈ ప్రకటన విడుదలైంది. అయితే ఈ లేఖపై పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా శాంతి చర్చలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ సరిహద్దులో ఆపరేషన్ కొనసాగుతోంది..

# హైదరాబాద్- పాతబస్తీలో 200కు పైగా పాకిస్తానీలు!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

వివిధ వీసాలతో హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న పాకిస్తానీలు. 156 మంది లాంగ్‌టర్మ్ 13 మంది షార్ట్ టర్మ్, 39 మంది బిజినెస్ వీసా 200 మంది రెండ్రోజుల్లో భారత్ వీడాల్సిందేనని కేంద్రం ఆదేశాలు పాకిస్తాన్ నుంచి వచ్చినవారిని వెదికి పట్టుకునేందుకు బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, మదీనగూడ, పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు 27వ తేదీనాటికి అందర్నీ గుర్తించి పాకిస్తాన్ పంపేలా ముమ్మర తనిఖీలు చేస్తున్న పోలీసులు

# ఎం.ఎల్.ఎ కూతురు నిశ్చితార్థానికి హాజరైన తెలంగాణ సీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

సంగారెడ్డిలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, తదితరులు.

# విజయవాడలో ఉగ్రవాదుల కదలికలు గాలింపు చర్యలు చేపటిన పోలీసులు




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారంతో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో కలకలం రేగింది. నగరంలో నలుగురు సిమి సానుభూతిపరులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రవాదుల కదలికలకు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు రెండు నెలల క్రితమే పోలీసులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. తాజాగా శుక్రవారం విజయవాడ పోలీసులు గొల్లపూడి, అశోక్ నగర్, లబ్బీపేటలో గాలిస్తున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తత ప్రకటించింది. వివిధ నగరాల్లో ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదుల సానుభూతిపరుల కోసం పోలీసులు ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు.

# ఏప్రిల్ 27న జరిగే రజోత్సవ సభ విజయవంతం చేయాలని కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ విజయ్ కుమార్ ప్రజలకు పిలుపు







హనుమకొండ జిల్లా ఏప్రిల్ 25 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈరోజు రెండోవ డివిజన్ గుండ్ల సింగారం కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ గణిపాక విజయ్ కుమార్ మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న జరిగే రజోత్సవం సభ సందర్భంగా సభను విజయవంతం చేయాలని గుండ్ల సింగారం ముఖ్య నాయకులు తో సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో రెండవ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడియా రాజు నాయక్ సీనియర్ నాయకులు గాదే మొగిలి మాదాసి కళ్యాణ్ రెండోవ డివిజన్ మైనార్టీ సెల్ సయ్యద్ ఖలీల్ జన్ను కృష్ణ యూత్ అధ్యక్షుడు గాదే శివ కుమార్, బ్రహ్మచారి భూక్య మోహన్ అజ్మీర వెంకటేష్ సమ్మయ్య తిరుపతి ఇందిరమ్మ కాలనీ ఖలీల్ యూత్ .ప్రశాంత్, నవీన్ ,అభిలాష్ ,బిక్షపతి, జనక్ ప్రసాద్ ,శ్రవణ్ ,రాజు, రూపేష్ ,అఖిల్ .మహిళలు విజయ రెడ్డి ,రజియా, అమరమ్మ, తదితరు పాల్గొన్నారు.

# పహల్గామ్ దాడులకు వ్యతిరేకంగా శివానందపురి కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు







నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి కీసర మండల్ దమ్మాయిగూడ శివ నందపురి కాలనీ మేడ్చల్ జిల్లా : కీసర మండలం శివానందపురి కాలనీలో కాశ్మీర్ లో గల పహల్గామ్ లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడిలో దాదాపు 28 మంది పౌరులు చనిపోవడం చాలా బాధాకరం. ఈ దాడి లో అనేక మంది ప్రజలు గాయాలపాలైనారు. మరియు 28 మంది చనిపోయారు. చనిపోయిన వారి యొక్క ఆత్మలకు శాంతి చేకూరాలని శివానందపురి కాలనీ తరఫున సానుభూతి తెలియజేశారు మరియు ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాలనీ వాసులు పాల్గొని తమ యొక్క సంఘీభావంన తెలియజేసారు.

# జమ్మూకశ్మీర్‌లో పహల్గాం దాడి తర్వాత భారత్ పాక్‌కు ఊహించని దెబ్బకొట్టింది.

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 25**

న్యూఢిల్లీ మిలిటరీ చర్యలు తీసుకొంటుందని ఊహించిన పాక్ సైనికాధికారులు సరిహద్దుల్లో తమ వనరులు మోహరించుకొని కూర్చొన్నారు.కానీ, వారి ఊహకు అందని దెబ్బకొట్టింది భారత్. అదే సింధూ జలాల ఒప్పందాన్ని (Indus Waters Treaty) సస్పెండ్ చేయడం. వాస్తవానికి గతంలో పాక్‌తో యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగినప్పుడు కూడా దయతో భారత్ ఈ ఒప్పందాన్ని రద్దు చేయకుండా కట్టుబడింది. ఎందుకంటే ఆ నదుల జలాలు పొరుగుదేశానికి జీవనాడులు. కానీ, ఈసారి సహనం నశించిపోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన నీటి పంపిణీల్లో సింధూ జలాల ఒప్పందం ఒకటి. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్–పాక్ దీనిని కుదుర్చుకొన్నాయి. ఆరు నదుల నీటిని ఇరుదేశాలు పంచుకొన్నాయి. దీని కింద సింధూ, జీలమ్, చీనాబ్ నదుల నీరు పాకిస్థాన్‌కు దక్కింది. ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. ఇక భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవాలి. అంటే జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. కానీ, పాక్ ఈ నీటి పైనే ఆధారపడింది. దీనిని దృష్టిలో ఉంచుకొనే ఎన్ని సంఘర్షణలు జరిగినా భారత్ దయతో ఈ ఒప్పందం కొనసాగించింది.

నిలిపివేతతో తీవ్ర పరిణామాలే.

ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెడుతుంది. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా ఈ నదుల పైనే ఆధారపడింది. ఆ దేశంలో 23.7 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ జలాలను వాడతారు. కరాచీ, లాహోర్, ముల్తాన్ నగరాలు నేరుగా ఈ నదుల నీటినే ప్రజలకు అందిస్తున్నాయి.

పాక్ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. 16 లక్షల హెక్టార్లు సాగవుతుంటాయి. ముఖ్యంగా పాక్ రాజకీయాలు, సైన్యాన్ని శాసించే పంజాబ్ ప్రావిన్స్‌కు ఇది జీవనాడి. ఆ దేశ జీడీపీలో 23 శాతం వ్యవసాయం నుంచే లభిస్తుంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో 68 శాతం ప్రజలు దీనిపైనే ఆధారపడ్డారు.

సింధూ బేసిన్ నుంచి పాక్‌కు 154.3 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఏఎఫ్) నీటిని ఏటా సరఫరా చేస్తోంది. ఆ దేశ ఆహారభద్రతకు ఇది చాలా కీలకం.

పాకిస్థాన్ ఇప్పటికే తీవ్రమైన నీటి కరవులో ఉంది. ఆ దేశ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ అధ్వానస్థితికి చేరింది. భూగర్భజలాలు పడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉప్పునీరు చొచ్చుకొస్తోంది.

పాకిస్థాన్ విద్యుత్తుకు కీలకమైన మంగల డ్యామ్‌ను జీలమ్ నదిపై నిర్మించారు. ఇది ఏటా ఆ దేశ విద్యుత్తు ఉత్పత్తిలో 8 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇక సింధూ నదిపై నిర్మించిన తర్బెల డ్యామ్ పాక్ వినియోగంలో 16 శాతానికి సమానమైన విద్యుత్తును తయారుచేస్తుంది. తాజాగా సింధూ జలాల ఒప్పందంతో పాక్‌లో 24శాతం జల విద్యుత్తుపై ప్రతికూల ప్రభావం పడనుంది.

మరోవైపు, తనకు ఇప్పటికే వస్తున్న నీటిని నిల్వ చేసుకొనే




సామర్థ్యం పాక్‌కు లేదు. అక్కడ మంగలా, తర్బెల డ్యామ్‌లు కేవలం 14.4 ఎమ్ఏఫ్ నీటిని మాత్రమే నిల్వ చేయగలవు. పాక్ వాటాగా ఏటా లభించే నీటిలో ఇది 10 శాతానికి సమానం.

పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు.

నిపుణులు ఏమంటున్నారు..?

గతంలో సింధూజలాల కమిషనర్‌గా పనిచేసిన ప్రదీప్‌కుమార్ సక్సెనా దీనిపై స్పందిస్తూ.. "నదికి ఎగువ భాగాన ఉన్న దేశంగా భారత్‌కు అధిక ఆప్షన్లు ఉంటాయి. ఈ ఒప్పందం రద్దుకు తొలి అడుగుగా.. ఈ సస్పెన్షన్‌ను చూడొచ్చు. ఇక ఒప్పందం రద్దుకు సరైన ప్రొవిజన్లు ఏమీ లేవు. కానీ, వియన్నా కన్వెన్షన్ ఆన్ లా ఆఫ్ ట్రీటీస్‌లోని ఆర్టికల్ 62 ప్రకారం పరిస్థితులు ఉంటే రద్దు చేసుకోవచ్చు.

సింధూ జలాల ఒప్పందం కింద కిషన్ గంగా ఇతర రిజర్వాయర్లలో పేరుకున్న బురదను తొలగించేందుకు నీటి విడుదలను ఈ ఒప్పదం ఆపుతుంది. ఎందుకంటే.. ఇప్పుడు నీరు దిగువకు విడుదల చేస్తే.. మళ్లీ నీరు నింపేందుకు ఆగస్టు వరకు ఎదురుచూడాల్సిందే. తాజాగా ఒప్పందం సస్పెన్షన్‌తో ఎప్పుడంటే అప్పుడు దిగువకు విడుదల చేసి.. తాజా నీటిని నింపుకొనే అవకాశం లభిస్తుంది. నిజంగా భారత్ ఇలా చేస్తే.. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి" అని పేర్కొన్నారు. ఇక వర్షాకాలంలో నీటి నిల్వలపై ఆంక్షలు తొలగినట్లే. కశ్మీర్‌లోయలో జీలం నది వరదలు రాకుండా నిర్మాణాలు చేపట్టేలా స్వేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చు.

తక్షణం లేకపోయినా.. మెల్లగా నొప్పి తెలుస్తుంది

భారత నిర్ణయం ప్రభావం తక్షణమే పాక్‌పై కనిపించకపోవచ్చు. నీటి ప్రవాహాన్ని వెంటనే ఆపడం సాధ్యం కాదు. సింధూ జలాలను నిల్వ చేయడానికి, మళ్లించడానికి తగిన వసతులు లేవు. ఇప్పటివరకు ఉన్న ఒప్పందం కారణంగా సింధూ, జీలం, చీనాబ్ నదుల ప్రవాహానికి ఆటంకం కలిగించే నిర్మాణాలు చేపట్టకూడదు. కాకపోతే తక్షణమే 5–10శాతం ప్రవాహాన్ని మాత్రం తగ్గించగలదు. ఒప్పందం నిలిపివేతతో భారత్ స్వేచ్ఛగా నిర్మాణాలు చేపట్టవచ్చు. ఇక్కడ భారీ డ్యామ్‌లకు ఏళ్ల సమయం పట్టొచ్చు. కానీ, ఒక్కసారి నిర్మాణాలు జరిగితే పాక్ గొంతు ఎండినట్లే. మహా అయితే పాక్ ప్రపంచ బ్యాంక్ లేదా ఐరాసకు వెళ్లి గోడు వెళ్లబోసుకుంటుంది.

# ఉగ్రవాది అసిఫ్ ఖాన్ ఇంటిని పేల్చిన భారత్ సైన్యం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 25

పుల్వామా జిల్లా త్రాల్‌లోని ఉగ్రవాది ఆసిఫ్ ఖాన్ ఇంటిని పేల్చేసిన భారత సైన్యం పహల్గాం ఉగ్రదాడిలో ఆసిఫ్ ఖాన్ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు

# కాశ్మీరులో ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య మతం పేరు అడిగి చంపేయడం దుర్మార్గం

## తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్..



సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25 భారతదేశ సమగ్రతను దెబ్బతీయటానికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ప్రయత్నాన్ని హిందూ,ముస్లింలందరం కలిసి సంఘటితంగా ఎదుర్కొంటామని తెదేపా విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు.కాశ్మీర్ లోని పహల్గామ్‌లో భార్యా,బిడ్డలతో విహారయాత్ర కు వెళ్లిన వారిని మతం,దేశం పేరు అడిగి చంపేయడం అత్యంత దుర్మార్గమన్నారు.మతాలకు అతీతంగా ప్రపంచమంతా ఈ ఘటనను ఖండిస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన సోమిశెట్టి మధుసూదన్, చంద్రమౌళితో పాటు ఉగ్రదాడికి బలైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం భగవంతుడు ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు.

# ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన వారికి నివాళులర్పించిన సిపిఐ సిపిఎం పార్టీలు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గామ్ నీ బైసరన్ లోయలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కర్లు కేవలం 10 నిమిషాల వ్యవధిలో 26 మంది పర్యటకుల ప్రాణాలను తీసి పారిపోయిన ఉగ్రవాదు లను ఇప్పటికీ వారి ఆజూక తెలుసుకో లేకపోవడం నిఘువర్గాల వైఫల్యంతో పాటు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ సిపిఎం నాయకులు బైరా పట్నం రామకృష్ణ మునుగోడు శ్రీనివాసరావు బి సూరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు జమ్మూ కాశ్మీర్లో పహల్గామ్ లో జరిగిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రమైన అమరావతి బస్టాండ్ సమీపంలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు

# కొత్తపాలెం గ్రామంలో ఈత కెళ్ళి మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల : మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో ఈత కెళ్ళి మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వేసవి సెలవులు కావడంతో చిన్నారులు ఆటలాడే సమయంలో నైనా, పల్లెటూర్లు పట్టణాల్లో ఎక్కడైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అంతేకాకుండా బావి, చెరువులు, గుంటల వద్దకు ఈత వెళ్లేవారు ఖచ్చితంగా అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సంఘటన జరగకుండా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను ఆయన తెలియజేశారు. యేసు రాజు(16), జస్వంత్(9) ఈతకు వెళ్లి మృతి చెందడం ఎంత బాధాకరమైన విషయం అని ఆ కుటుంబ సభ్యులకు వైయస్ఆర్ సీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలియజేశారు.

# ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి గురజాల మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో ఈత కెళ్ళి మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వేసవి సెలవులు కావడంతో చిన్నారులు ఆటలాడే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అంతేకాకుండా బావి, చెరువులు, గుంటల వద్దకు ఈత వెళ్లేవారు ఖచ్చితంగా అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సంఘటన జరగకుండా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను ఆయన తెలియజేశారు. యేసు రాజు(16), జస్వంత్(9) ఈతకు వెళ్లి మృతి చెందడం ఏంతో బాధాకరమైన విషయం అని ఆ కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ సీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలియజేశారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి నిఘా వైఫల్యమే... గార్లపాటి దాసు.



క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడం నిఘా వైఫల్యమేనని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆనందముగా గడుపుతున్న పర్యాటకుల పై విచక్షణ రహితముగా కాల్పులు జరిపి 28 మందిని చంపటం దుర్మార్గమైన చర్య అన్నారు. దేశ చరిత్రలో ఉగ్రవాదుల దాడి చీకటి రోజుగా మిగిలిపోతుందని అన్నారు. భారతదేశంలో కోవిడ్ అనంతరం కేంద్రంలోని పాలకులు సాయుధ దళాలకు సంబంధించి ఎలాంటి రిక్రూట్మెంట్ జరపకపోవడం కూడా పాలకుల వైఫల్యమే అంటున్నారు. ఉగ్రవాదులకు కులాలు , మతాలతో పని లేదు కానీ బిజెపి సోషల్ మీడియా లో ఈ సంఘటనను హిందూ మరియు ముస్లింల మధ్య తగాదా పెట్టడానికి చూడటం సిగ్గుచేటని అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన కుటుంబాల వారికి కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం ఇచ్చి ఆదుకోవాలన్నరు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ. ఈ దుఃఖ సమయంలో బాధిత కుటుంబాల అందరికీ మనదేశంలోని ప్రజలందరము అండగా ఉందామని గార్లపాటి దాసు తెలిపారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

ఎ ఎన్ యు నివాస్ న్యూస్ ప్రతినిధి మే డే సందర్భంగా ఉద్యోగ కార్మికుల క్రీడా సాంస్కృతి ఉత్సవాల ద్వారా వారోత్సవాలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా మేడేను క్రీడా సాంస్కృతి ఉత్సవాల ద్వారా వారోత్సవాలు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ కార్మికులను వీటిలో పాల్గొనేలా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయంలో భాగంగా గుంటూరు జిల్లా కమిటీ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందించారు.

# సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ ప్లాన్ ఖరారు రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు




సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 25 నల్గొండ జిల్లాలో 11.50 లక్షల ఎకరాల్లో పంట సాగు పత్తి, వరి సాగుపైనే మొగ్గుచూపుతున్న రైతులు నల్గొండ ఖరీఫ్ సీజన్ కోసం రైతులు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 6,17,480 ఎకరాలు, నల్గొండ జిల్లాలో 11,50,556 ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. అయితే ఈసారి వరి వైపు కాకుండా ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించడంతో నల్గొండ జిల్లాలో ఈ ఖరీఫ్ లో పత్తి వైపే మొగ్గు చూపుతున్నారు.

నల్గొండ జిల్లాలో 11, 50,556 ఎకరాల్లో సాగు

నల్గొండ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ లో 11,50,556 ఎకరాల్లో పంట సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. పత్తి 5,47,409 ఎకరాలు, వరి 5,24,551 ఎకరాలు, ఉద్యానవన పంటలు 73,104 ఎకరాలు, కంది 2,829 ఎకరాలు, ఇతర పంటలు 1924 ఎకరాలు సాగు చేస్తారని తెలిపారు. గతేడాది పోలిస్తే ఈసారి పత్తి పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లాలో సాగర్, మూసీ, ఏఎంఆర్పీ, చెరువులు, బోరుబావుల కింద పంట సాగు చేస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో 6,17,480 ఎకరాల్లో సాగు..

సూర్యాపేట జిల్లాలో రానున్న వర్షాకాలంలో 6,17,480 ఎకరాల్లో పంట సాగు కానుంది. అత్యధికంగా వరి 4,85,215 ఎకరాలు, పత్తి 91 వేల ఎకరాలు సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు. గతేడాది వానాకాలంలో 6,34,400 ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని భావించిన 6,13,888 ఎకరాల్లో సాగు చేశారు. ఆరుతడి పంటలైన కంది 7,500 ఎకరాలు, పెసర 4 వేలు, వేరుశనగ 1,250 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసిన అధికారులు సాగు చేసేందుకు రైతులు ముందుకురాలేదు.

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

సూర్యాపేట జిల్లాలో సాగయ్యే 4,85,215 ఎకరాలకు 87,322 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం పడనున్నాయి. కంది 2,650 ఎకరాలకు 159 క్వింటాళ్లు, పెసర 2,700 ఎకరాలకు 108 క్వింటాళ్లు, జొన్నలు 45 ఎకరాలకు 5 క్వింటాళు ,, వేరుశనగ 400 ఎకరాలకు 360 క్వింటాళ్ల విత్తనాలు కావాల్సి ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. వరి తర్వాత రెండో స్థానంలో ఉండే పత్తి విత్తనాలు 2,27,500 ప్యాకెట్లు రైతులు వినియోగించనున్నారు. ఇక 8,580 ఎకరాల్లో పచ్చిరొట్టె విత్తనాలు అవసరమని వ్యవసాయశాఖ నివేదికలు పంపారు. నల్గొండ జిల్లాలో పత్తి విత్తనాలు 16.81 లక్షల ప్యాకెట్లు, వరి విత్తనాలు 1,26,800 క్వింటాళ్లు, కంది 1,250 క్వింటాళ్లు, పెసర 149 క్వింటాళ్లు, వేరుశనగ 1545 క్వింటాళ్లు అవసరం అవుతాయని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

# బడి బయట పిల్లలు పాఠశాలలో చేరికపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి.

## -అల్పదాయ వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయింపు.

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలలో చేరికలపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధనపై ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్క తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ పదో తరగతి పరీక్ష ఫలితాలు, ప్రభుత్వ పాఠశాలలో చేరికలు, అల్పదాయ వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయింపు, బడి బయట పిల్లలు చేరికలు, ఆపార్ ఐడి నమోదు అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య ఎందుకు మేటిగా నిలుస్తుందో ప్రతి ఒక్కరికి తెలియచెప్పాలన్నారు. కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విధానంపై ప్రతి ఒక్కరికి తెలియ చెప్పడమే ప్రధానమన్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు గొప్ప మేలు తలపెడుతున్నామన్న భావనతో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాళ్లు ఎంత మేలు చేస్తున్నారో 10వ తరగతితోనే తెలిసిపోతుందన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో అన్ని మౌలిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం, దుస్తులు, బ్యాగ్ తదితర వాటితో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనని, దీనికి మీ వంతుగా మరింత ప్రచారం, అవగాహన కలగజేస్తే సరిపోతుందని అన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచే లక్ష్యంగా బడి బయట పిల్లలు ఉండకూడదని మన ముఖ్యమంత్రి దాదాపు 20 సంవత్సరాల క్రితమే సూచించడం జరిగిందని, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి కూడా పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని, వారు మెరుగైన విద్యకు అందిస్తున్న చేయూతతో పాటు మీరు మరింత శ్రద్ధతో బాగా పనిచేసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం కొరవడడం జరిగిందన్నారు. గ్రామ, మండల స్థాయిలో ప్రణాళికలను సిద్ధం చేసుకుని మండల ప్రత్యేక అధికారి, ఎంఈఓ, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా 82.15 శాతం నమోదు చేసుకుని రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచిందన్నారు. రానున్న విద్యా సంవత్సరం ఫలితాల్లో ఈ స్థానం మరింత తగ్గాలన్నారు. జిల్లాలో మొత్తం 21,539 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా వారిలో మగ పిల్లలు 10,924 మందికి గాను 8,612 మంది ఉత్తీర్ణత చెంది 78.84 శాతం, ఆడపిల్లలు 10,615 మందికి గాను 9,083 మంది ఉత్తీర్ణత చెంది 85.57 శాతాన్ని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు మే 19 నుండి మే 28 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరికి ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని డీఈఓ ను ఆదేశించారు. అల్పదాయ వర్గాల పిల్లలకు ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25% కోటా సీట్లు భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని, ఏప్రిల్ 28 నుండి మే 15 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 25 శాతం సీట్లు భర్తీ సమయంలో సింగిల్ పేరెంట్ చిల్డ్రన్, తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా ఇంకా 32,723 మంది విద్యార్థులకు ఆపార్ ఐడి జనరేట్ చేయాల్సిందని, దీనిపై ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొంతమంది పిల్లల తల్లిదండ్రులు ఆధార్ డేటా నమోదు చేసి ఉంటారని, వాళ్ల వద్ద సమాచారం ఉండకపోవచ్చునని, మళ్లీ ఆ పిల్లవాని డేటా నమోదుకు సాధ్యపడదన్నారు. ఇటువంటి కేసులకు సంబంధించిన ఆధార్ లేని పిల్లల వివరాలను సేకరించి మండలాల వారిగా అందజేస్తే హైదరాబాదులోని ఆధార్ రీజనల్ సెంటర్ కు పంపి సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు బడి బయట ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని, ముఖ్యంగా 6, 7, 8 తరగతులలో డ్రాప్స్ ఔట్స్ ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని నిరోధించడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలన్నారు. సమావేశం అనంతరం “మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం.. బడివైపు ఒక అడుగు” సమాచారంతో కూడిన కరపత్రాన్ని, గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఇఓ ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి. శ్యాంసుందర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, డిప్యూటీ ఈవోలు, డీఈఓ కార్యాలయం ఏడి ఎన్.సత్యనారాయణ, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం కి టెర్రరిస్ట్ లకు ఎలాంటి సంబంధం లేదు, ఉగ్రవాదం నశించాలి - ముఫ్తీ మౌలనా షార్ఫుధిన్.





పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ప్రతినిధి ఇస్లాంలో అన్యాయంగా ఒకరిని చంపితే సమస్త మానవాళి ను చంపినట్టే అని ఎవరైతే ఇస్లాం పేరుతో ఇటువంటి ఉగ్రదాడులు చేస్తున్నారో వారు అసలు ముస్లిం లే కాదని ఖురాన్ చదివితే వారు మరొకరిని చంపారని ముఫ్తీ మౌలానా షఫుద్దీన్ అన్నారుశుక్రవారం ముస్లిం యూత్ పిడుగురాళ్ల వెల్ఫేర్ అసోసియేషన్ పిడుగురాళ్ల పిలుపు మేరకు పల్గహం దాడిలో మృతి చెందిన భారతీయ సోదరులకు సంతాపంగా నల్ల రిబ్బన్ లు , నల్ల జండా లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్ మాట్లాడుతూ పల్గహం లో జరిగిన దాడి ఒక పిరికి పందల చర్య అని తద్వారా దేశంలో హిందూ ముస్లిం ల మధ్య గొడవలు రేపాలని చూస్తున్నారని , ఇక్కడ హిందూ ముస్లిం లు సహోదరులు లా కలిసి మెలిసి ఉంటారని వీరి ఐక్యత ను దెబ్బ తీయలేరు అని అన్నారుఅనంతరం మృతి చెందిన వారి కోసం దుఆ చేశారుఈ కార్యక్రమంలో సూఫీ మస్జిద్ ముతవల్లి షేక్ రజాక్, షేక్ షరీఫ్, షేక్ మున్నా, సయ్యద్ ఆరిఫ్, గోల్డ్ సైదా, తాజుద్దీన్, నన్నే సా, ఖాసీం, సుభాని, నాగుర్, రజాక్ ,ఇమ్రాన్ , మరియు జమాత్ సభ్యులు పాల్గొన్నారు..

# సంప్రదాయ బద్ధంగా సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం




భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సంప్రదాయబద్ధంగా సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో గాదిరాజు శ్రీహరిరాజు, లావణ్య దంపతులచే అర్చకులు శ్రీనివాస చార్యులు శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాలతో సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం నిర్వహించారు. వందలాది మంది మహిళలు హెూమ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడ్డటంలో ప్రజలంతా ఉద్యమించాలి ..

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు.




భీమవరం.నివాస్ న్యూస్ ప్రతినిధి ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడ్డటంలో ప్రజలంతా ఉద్యమించాలని డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా ప్లాస్టిక్ నిషేధ కమిటీ అధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ప్రచార భేరి గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వస్తుందని తెలిసి కూడా వాడటం అవివేకమని, ప్లాస్టిక్ నిషేధంపై జిల్లా అధికారులు ఉక్కుపాదం మోపారని అన్నారు. నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాగరాణి, జేసి రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై ఉద్యమిస్తున్నారని, ఇప్పటికే భీమవరం పట్టణంలో 40 శాతం వరకు ఫలితం కనిపించిందని, ఇకపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు. అనంతరం గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. కొత్తపల్లి నాగరాజు, పొత్తూరి వెంకటేశ్వర రాజు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా




సత్తెనపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంఐదేళ్లపాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయి గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఒక నిర్మాణం జరగలేదుసత్తెనపల్లి రూరల్ మండలం భీమవరం గ్రామంలో పల్లె పండుగలు ఇచ్చిన హామీల భాగంగా. గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్. మరియు ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైన్స్, ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్వర్టును ప్రారంభించిన. శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ సత్తెనపల్లి రూరల్ మండలం గండ్లూరు గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభలో



పాల్గొని. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుదాం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రకు కృషి చేద్దాం. ఎంపీడీవో వెంగళరావు




మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 2047 కు సహకరిద్దామని ఎంపీడీవో వెంగళరావు అన్నారు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారంతో పాటు ప్రభుత్వ అధికారుల కృషి ఎంతైనా అవసరం అన్నారు పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఎస్ డబ్ల్యూ బి సి లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ గ్రీన్ గార్డులను శాలువాతో వేదికపై ఘనంగా సన్మానించారు ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో

సూపర్నెంట్ ఎస్వీఎల్ ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ సుధా స్రవంతి పి ఆర్ ఏ ఈ నాగేశ్వరరావు ఉపాధి హామీ ఎపిఎం చంద్రరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు యడ్లపల్లి రామారావు లక్ష్మయ్య ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ప్రదర్శనలు

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిని నిరసిస్తూ బుధవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. బాధితులకు సంఘీభావం వెల్లువెతింది. గుంటూరులోని వైసిపి జిల్లా కార్యాలయం నుండి బృందావన్ గార్డెన్స్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు చేయకుండా కేంద్ర నిఘాబృందం వ్యవహరించాలని కోరారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కమిషనర్ అభినందనలు



భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి భీమవరం పట్టణ పురపాలక సంఘం పరిధిలోని ఆరు హైస్కూల్లో పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అభినందించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ భీమవరం మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రతిభ చాటడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రగతిని ఉన్నత విద్యపై సాగించి జీవితాలలో అత్యున్నత స్థాయిలో స్థిర పడాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ప్రభుత్వ పాఠశాలలో మధ్య తరగతి పేద విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ 583 మార్కులు సాధించడం గొప్ప విశేషమని అన్నారు. అనంతరం పాఠశాలలోని ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన 12 మంది విద్యార్థులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఆయా హైస్కూల్ హెచ్ఎంలు కే వెంకటరావు, పిబి శ్రీనివాస్, సత్యనారాయణ, వారణాసి రాధాకృష్ణ, విశ్వనాథ రాజు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు: గోరంట్ల మాధవ్కు మే 7 వరకు రిమాండ్...



గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్పై దాడి కేసులో రిమాండ్లో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ను పోలీసులు రెండు రోజుల కస్టడీ విచారణకు గుంటూరుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గోరంట్ల మాధవ్ను నల్లపాడు పోలీస్ స్టేషన్లో 2 రోజులపాటు విచారించారు. నేటితో రెండు రోజులు గడువు పూర్తి కావడంతో మాధవన్ నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకు హాజరు పరచగా ఆయనకు గుంటూరు మొబైల్ కోర్టు మే7 తారీఖు వరకు రిమాండ్ విధించింది.

# అంబరాన్నంటిన వార్షికోత్సవం



యర్రగొండపాలెం :నివాస్ న్యూస్ ప్రతినిధి యర్రగొండపాలెం మండలంలోని వై కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ఆటపాటలతో మీ పిల్లల ప్రతిభను మీరే గమనించవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మానసిక పెరుగుదల, శారీరక ఎదుగుదల కోసం వార్షికోత్సవం, జాతీయ పండుగలు, క్రీడా కార్యక్రమాలు కూడా జరుపుతుంటామని తెలిపారు. చిన్నారులు చక్కని వేషధారణలు, చక్కని సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారని, చక్కని ప్రతిభ కనబరిచే విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న ఉత్సాహ వంతులైన ఉపాధ్యాయులు వుండటం మీ అదృష్టమన్నారు. అంతరించిపోతున్న భజన, కోలాటం లాంటి కళా సంస్కృతిని చిన్నారులకు తెలిసేలా చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఆ పాఠశాల లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అలాగే యర్రగొండపాలెం బీసీ, ఎంపియుపిఎస్ పాఠశాలల్లో కూడా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె రమాదేవి, లాలాజ్యోతి, జె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బాబుల్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, ఆత్మానంద ప్రభాకరరావు, చాంద్‌బాషా, రత్తయ్య, మాటా సుబ్బారావు, మహేశ్వరి, సిఆర్ఎంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# తేనెటీగల దాడిలో పలువురు గాయాలు



కురుపాం నివాస్ న్యూస్ ప్రతినిధి తేనె టీగల దాడిలో పలువురికి గాయాలైన సంఘటన మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రమైన కురుపాంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం శివన్నపేట గ్రామంలో వివాహ కార్యక్రమం సందర్భంగా డీజే పాటలతో ఊరేగింపు జరుగుతుండగా కురుపాం నుండి శివన్నపేటకు వెళ్లే దారి వద్ద ఉన్నటువంటి చెట్టులో తేనె పట్టు కదిలి సుమారు 50 మందిపై తేనెటీగల దాడి చేశాయని, గాయాలు పాలైన వారు వెంటనే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందుతున్నారని ఒకరి పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ ఇదే చెట్టు వద్ద నుండి పలుమార్లు తేనెటీగల దాడికి గురై జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్టు వద్ద నుండి తేనెటీగలను తొలగించే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలి.

## -జిల్లా జడ్జి- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎ . వాసంతి



నరసాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి నర్సాపురం పదవ అదనపు జిల్లా జడ్జి- మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎ . వాసంతి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో గురువారం నర్సాపురం కోర్టుహాల్ నందు ప్యానెల్ లాయర్స్ , నామినేట్ మెంబర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఎ .వాసంతి మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగహన సదస్సులు ద్వారా సామాన్య ప్రజలకు న్యాయ వ్యవస్థ పై విశ్వాసం కలిగేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పేద కుటుంబాలకు మెరుగైన న్యాయం అందేటట్లు ప్రజల్లో చైతన్యం కలిగించాలి. ఉన్నత న్యాయ సేవా సంస్థల ఉత్తర్వుల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మే నెల 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అందరూ గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పర్చూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. స్థానిక యూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను మహిళలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన అనంతరం మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుంది అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం మహిళలు తమ గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. శిక్షణ నేర్చుకుంటున్నా మహిళలతో ఫోటో దిగారు. అనంతరం ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న మసీదు ప్రాణదాన్ని పరిశీలించారు. ఆర్థిక చేయూతను అందించాలని ఎమ్మెల్యేని కోరగా మసీదు నిర్మాణానికి తన వంతు సహాకారాలు అందిస్తానని చెప్పారు. అలాగే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే చీరాల రోడ్డులోని వై ఆర్ హై స్కూల్ ఎదురుగా నిర్మించిన ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. త్వరలోనే ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు అందుబాటులకు రానున్నదని పేర్కొన్నారు. అనంతరం తిమ్మరాజుపాలెం కాలనీలో వే వేసిన సిసి రోడ్లను డ్రైనేజీ కాలువను పరిశీలించారు.కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, ఇఓపిఆర్డి కే సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి మస్తాన్ రావు , టిడిపి నాయకులు షేక్ షంశుద్ధిన్, షేక్ హుస్సేన్ షేక్ గౌన్ బాషా, మల్లికార్జున్ రావు, శ్రీనివాసరావు, టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# నగర పరిధిలో పందులు పెంపక కేంద్రాలు నిర్వహించరాదు



విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి నగర పరిధిలో ఎక్కడా పందుల పెంపక కేంద్రాలు నిర్వహించరాదని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పందుల పెంపకం దారులకు నిర్దేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పందుల పెంపకందారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం నగర పరిధికి వెలుపల 3 నుండి 5 కిలోమీటర్ల దూరంలో పందుల పెంపక కేంద్రాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఇందుకోసం నగర పరిధికి వెలుపల నిర్దేశిత స్థలాన్ని గుర్తించి రెవెన్యూ విభాగానికి నివేదించేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందుకు ముందస్తుగా నగరంలో ఎంతమంది పందుల పెంపకందారులు ఉన్నారు, వారి వద్ద ఎన్ని పందులు ఉన్నాయన్న విషయాన్ని సేకరించామన్నారు. నగరంలో మొత్తం 60 మంది వరకు పందుల పెంపకందారుల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఒక్కొక్కరి వద్ద 4 వరకు పందులు ఉన్నట్లు తెలిపారని అన్నారు. దీని ప్రకారం పందుల పెంపకానికి ఎంత స్థలం అవసరమవుతుందో అంచనా వేసి అట్టి స్థలాన్ని గుర్తించి రెవెన్యూ అధికారులకు నివేదించనున్నామని తెలిపారు. అటు పిమ్మట ఏ ఒక్కరూ నగర పరిధిలో పందులను పెంచకూడదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పందులను పెంచినట్లు గుర్తిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజధానిలో కార్మికుల సందడి - పనుల ప్రారంభానికి సన్నాహాలు

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని గ్రామాల్లో కార్మికుల సందడి ప్రారంభమైంది. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి సమయం సమీపిస్తున్న వేళ పనులు దక్కించుకున్న గుత్తేదారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు గుత్తేదారు సంస్థలు కార్మికులను వివిధ ప్రాంతాల నుంచి రప్పిస్తున్నాయి. ఇప్పటికే దాదాపు 3000 మందికి పైగా వచ్చేశారు. వీరి కోసం పని ప్రదేశాల వద్ద షెడ్లతో తాత్కాలిక నివాస సముదాయాలను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే నెల 2న సాయంత్రం 4 గంటలకు ప్రధాని మోదీ రాజధాని పనుల ప్రారంభానికి అమరావతి రానున్నారు.

మొదలవనున్న పనులు: 2019 ఏప్రిల్ వరకు రాజధానిలో నిరంతరం రాత్రీ, పగలు తేడా లేకుండా నిర్మాణ పనులు సాగాయి. తిరిగి అదే రీతిలో పనులు చేసేందుకు ఏజెన్సీలు సన్నద్ధం అవుతున్నాయి. ఇప్పటి వరకు రూ.41,000 కోట్లతో పలు పనులకు సీఆర్డీఏ, ఏడీసీఎల్ టెండర్లు పిలిచింది. పనులు దక్కించుకున్న గుత్తేదారులకు ఎల్ఓఏలను అందించారు. మేఘా, బీఎస్ఆర్, ఎన్సీసీ, ఆర్వీఆర్: ఎల్అండ్టి, కెఎంవీ, తదితర సంస్థలు దక్కించుకున్నాయి. రహదారులు, భవనాలు, ఎల్పీఎస్ లేఔట్ల అభివృద్ధి, వరద ముంపు నివారణకు కాలువల నిర్మాణం వంటి పనులు ప్రారంభం కానున్నాయి.

15,000 మందిపైనే: గుత్తేదారులు కార్మికుల కోసం ముమ్మరంగా శిబిరాలను తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే నెలలో సుమారు 15,000 మంది కార్మికులు తరలిరానున్నారు. బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ తదితర రాష్ట్రాల కార్మికులు పనుల కోసం తరలివచ్చారు. కార్మికుల వసతి శిబిరాల నిర్మాణం, క్రేన్లు, లారీలు, ప్రొక్లెయిన్ల డ్రైవర్లు, క్లీనర్లు, సిమెంటు తాపీ పని వర్కర్లు, రహదారుల నిర్మాణ కార్మికులు భారీగా అమరావతి చేరుకున్నారు. ప్రస్తుతం రహదారులు, కట్టడాల్లో జంగిల్ క్లియరెన్స్ జోరుగా సాగుతున్నాయి. మరోవైపు కాలువల్లో పొక్లెయిన్‌ల సాయంతో పూడికతీత వేగంగా జరుగుతోంది.



అందుబాటులో ఇసుక, కంకర: త్వరలో పెద్దఎత్తున పనులు ప్రారంభం కానున్న దృష్ట్యా సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు పనులకు, గుత్తేదారులకు ఆటంకాలు తలెత్తకుండా చర్యలు ప్రారంభించారు. ప్రధానంగా ఇసుక, కంకర భారీగా అవసరం. తగిన నిల్వలు ఉండేలా గనుల శాఖ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు. కార్మికుల శిబిరాలకు విద్యుత్తు కనెక్షన్లు వెంటనే ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

దాదాపు 2 కోట్ల మెట్రిక్ టన్నుల మేర ఇసుక అవసరమని ఇప్పటికే సీఆర్డీఏ అధికారులు గుంటూరు జిల్లా గనుల శాఖ అధికారులకు ఇండెంట్ ఇచ్చారు. ఎల్పీఎస్ లే ఔట్లలో మౌలిక వసతులకు 1.18 కోట్ల క్యూబిక్ మీటర్లు, నివాస సముదాయాల నిర్మాణానికి 11.77 లక్షల క్యూబిక్ మీటర్లు, ఏడీసీఎల్ పనులకు 67.88 లక్షల క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అవసరం. దీంతోపాటు కంకరను గుంటూరు పరిధిలోని పేరేచర్ల, విజయవాడ సమీపంలోని పరిటాల క్వారీల నుంచి అనుమతించే వీలుంది.

# ఉగ్రదాడిని సమర్థించిన ఎమ్మెల్యే అరెస్ట్

గౌహతి,నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌ను సమర్థించారనే ఆరోపణలపై అసోం పోలీసులు ప్రతిపక్ష ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఎమ్మెల్యే అమీనుల్ ఇస్లాంను దేశద్రోహం ఆరోపణలపై అరెస్టు చేశారు . డింగ్ నియోజకవర్గం నుండి మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికైన ఇస్లాంను నాగావ్ జిల్లాలోని తన నివాసంలో అరెస్టు చేశారు. కాగా ఏఐయూడీఎఫ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ అభిప్రాయాలు ఆయన సొంత అభిప్రాయాలే తప్ప పార్టీవి కావు అని పేర్కొంది.“ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిపై థింగ్ ఎమ్మెల్యే ఇస్లాం చాలా తప్పుడు ప్రకటన” చేస్తున్నట్లు సోషల్ మీడియాలో



చక్కర్లు కొడుతున్న వీడియోను పోలీసులు గమనించారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) స్వప్ననీల్ దేకా తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్రవాదులను ఎలా సమర్థిస్తున్నారో గమనించిన అస్సాం పోలీసులు, తప్పుదారి పట్టించే, రెచ్చగొట్టే ప్రకటనలను వ్యాప్తి చేసినందుకు భారతీయ న్యాయ సంహితలోని 152, 196, 197(1), 113(3), 352, 353 సెక్షన్ల కింద అతనిపై కేసు నమోదు చేశారు. అతన్ని అరెస్టు చేశామని, నేడు కోర్టులో హాజరుపరుస్తామని ఎస్పీ తెలిపారు.

# అధికార లాంఛనాలతో ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

విశాఖనివాస్ న్యూస్ ప్రతినిధి కాశ్మీర్ లోని పహెల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు మఅతి చెందారు. మఅతుల్లో ఒకరు విశాఖకు చెందిన చంద్రమౌళి. శుక్రవారం చంద్రమౌళి పార్థివదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి మఅత దేహాన్ని అంత్యక్రియలు నిర్వహించేందుకు తీసుకెళుతుండగా ఆయన కుమార్తె తీవ్రంగా రోదించింది. బంధువులు, స్నేహితులు కన్నీరు పెట్టుకున్నారు. చంద్రమౌళి అంతిమయాత్రలో విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హెూం మంత్రి వంగలపూడి అనిత, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. చంద్రమౌళి పార్థివదేహానికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నేతలు నివాళులర్పించారు. ఆయన



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చంద్రమౌళి మఅతితో విశాఖలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రమౌళి స్నేహితులు ఆయన లేడనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. కాశ్మీర్ పర్యటనను ఈరోజుతో ముగించుకొని.. అంటే ఏప్రిల్ 25వ తేదీన ముగించుకుని సేఫ్‌గా తిరిగి వస్తాడనుకుంటే.. ఈ రోజు ఇలా జరగడం చాలా బాధగా ఉందని బంధువులు, స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పహెల్గామ్ ఉగ్రమూకల దాడిలో మఅతి చెందిన నెల్లూరు వాసి మధుసూదన్ పార్థివదేహానికి నిన్న అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ అంత్యక్రియల్లో పాల్గన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మధుసూదన్ మఅతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మధుసూదన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ‘మోదీ సర్కార్ ఏం చేసినా మా మద్దతు’- పహల్గాం బాధితులకు రాహుల్ పరామర్శ

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఉగ్రవాదానికి భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఉగ్రదాడి బాధితులను కలిసి పరామర్శించి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.

“సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని. ఈ ఉగ్రచర్యను జమ్మూ కశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్‌తోపాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా” అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా భేటీ అయ్యారు. సరిహద్దులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను ఆయనకు వివరించినట్లు సమాచారం. శ్రీనగర్, ఉదంపుర్‌లో పర్యటించిన ఆర్మీ చీఫ్, కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి



పాకిస్థాన్ సైన్యం తూట్లు పొడుస్తున్న వేళ ఈ వరుస సమీక్షలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మరోవైపు, పహల్గాంలో పాశవిక దాడికి పాల్పడిన ఉగ్రవాదులు భారత్‌ను మరింత రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్‌సైట్ హ్యాక్‌కు గురైంది. పాకిస్థాన్‌కు చెందిన హ్యాకింగ్ బృందం ఈ చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రెండు దేశాల సిద్ధాంతంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన హ్యాకర్లు, హెూం పేజీలో ఓ ఇమేజ్‌ను పోస్టు చేశారు. దీనిని ఆర్మీ వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. అయితే, ఇప్పటికే దీన్ని పరిష్కరించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.

# సిఎం రేవంత్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా

తెలంగాణ నివాస్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు పలు సుప్రీం కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12 వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది కొత్తగూడెం సభలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై బిజెపి క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆయన ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో బిజెపి పరువుకు నష్టం కలిగిందని



పిటిషనర్ కాసం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్ రెడ్డి ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం.వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి మినహాయింపు ఇస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై మాత్రం స్టే కు నిరాకరించింది.

# ఏపీలో మే నెల నుంచి కొత్త పెన్షన్లు

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ పథకాల అమలులో మరో కీలక చర్య తీసుకుంది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువులకు స్పౌజ్ పెన్షన్ అందించే నూతన విధానాన్ని ప్రాథమికంగా అమలు చేయబోతున్నారు. ఈ పథకం ద్వారా తమ భర్తను కోల్పోయిన వేలాది మంది మహిళలకు నెలనెలా ఆర్థిక భద్రత కల్పించనుంది ప్రభుత్వం. గతంలో పెన్షన్ పొందుతున్న భర్త మరణించినపుడు భార్యకు వెంటనే పెన్షన్ బదలాయింపు జరగకుండా ఆలస్యం అవుతూ ఉండేది. కానీ ఇప్పుడు నవంబర్ 2023 నుంచి అమలులోకి వచ్చిన స్పౌజ్ కేటగిరీ ద్వారా అలాంటి వితంతువులకు వెంటనే సాయం అందేలా చర్యలు చేపట్టారు.

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం – ఏప్రిల్ 25 నుంచి అప్లికేషన్లు

ఏపీ ప్రభుత్వం స్పౌజ్ కేటగిరీకి చెందిన దరఖాస్తులను ఏప్రిల్ 25, 2025 నుంచి గ్రామ, వార్డు సచివాలయాలలో స్వీకరిస్తోంది. అర్హత కలిగిన వారు తమ భర్త మృతి ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఇతర సంబంధిత పత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 30లోగా దరఖాస్తులు సమర్పించినవారికి మే 1 నుంచే పెన్షన్ అందించనున్నారు. ఎవరైనా ఈ తేదీ లోపు నమోదు చేయలేకపోతే, వారు జూన్ 1 నుంచి పింఛన్ పొందవచ్చు. ఈ విధానం వల్ల మరణించిన వారి భార్యలకు ఇకపై వేచి ఉండాల్సిన అవసరం లేకుండా తక్షణం పెన్షన్ అందేలా మారింది.

89,788 మంది కొత్త లబ్ధిదారులకు మే నుంచి రూ.4000 పెన్షన్

ఈసారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వివరాల ప్రకారం, 89,788 మంది స్పౌజ్ లబ్ధిదారులు మే నెల నుంచి రూ.4000 పెన్షన్‌ను పొందనున్నారు. ఇది ఏకంగా నెలకు రూ. 35.91 కోట్ల అదనపు భారం ప్రభుత్వానికి కలిగించినా, సామాజిక న్యాయ పరిరక్షణలో భాగంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. డిసెంబరు 1, 2023 నుంచి అక్టోబరు 31, 2024 మధ్య కాలంలో భర్త మృతి చెందిన వితంతువులు ఈ పథకానికి అర్హులు.

సామాజిక న్యాయం కోసం మానవీయ నిర్ణయం

ఈ పథకం అమలుతో వితంతువులు తక్షణ ఆర్థిక సాయం పొందే అవకాశం



లభిస్తుంది. ఎలాంటి రాజకీయ ప్రేరణలకన్నా ముందుగా మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎంతో మంది బాధితులు పింఛన్ బదిలీ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే గుర్తింపు, ధ్రువీకరణ జరిగి, మే నెల నుంచే సాయం అందుతుంది.

అర్హతకు కావలసిన పత్రాలు ఇవే

అర్హులుగా పరిగణించబడేందుకు భర్త మృతి ధ్రువీకరణ పత్రం, అర్హురాలి ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల వివరాలు వంటి ఆధారాలు అవసరం. వీటిని సమర్పించేందుకు ఎలాంటి జటిల ప్రక్రియ లేకుండా సులభతరం చేశారు. సచివాలయ అధికారులు దరఖాస్తుల్ని స్వీకరించి త్వరితంగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు.

మహిళా సాధికారతకు బలమైన అడుగు

ఈ పథకం ద్వారా వితంతువుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని, వారి జీవితంలో కొత్త ఆశలు జగిలిపోతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఒక సామాజిక న్యాయ చర్య మాత్రమే కాకుండా, మహిళా సాధికారతకు దోహదపడే కీలకమైన పథకంగా నిలుస్తుంది.

# సోనియా, రాహుల్ కు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నో

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈడీ సమర్పించిన పత్రాల్లోని లోపాలను సరిదిద్దాలని, కేసుకు సంబంధించి మరింత నిర్ధారణతో కూడిన సరైన పత్రాలను అందించాలని న్యాయస్థానం దర్యాప్తు సంస్థను ఆదేశించింది. “పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేను'' అని న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ దశలో విచారణను ఆలస్యం చేయవద్దని, నోటీసులు జారీ చేయాలని ఈడీ తరఫు న్యాయవాది కోరినప్పటికీ, న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. ఈ మేరకు కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏప్రిల్ 9వ తేదీన చార్జిషీట్ దాఖలు



చేసిన విషయం విదితమే. సుమారు రూ. 5,000 కోట్ల మేర మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ ఈ చార్జిషీట్‌లో ఆరోపించింది. ఈ పరిణామం సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై క్రిమినల్ విచారణ ప్రారంభించే దిశగా ఈడీ వేసిన కీలక అడుగుగా పరిగణిస్తున్నారు. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చార్జిషీట్‌లో ఐదుగురు వ్యక్తులు, రెండు కంపెనీలను నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో గాంధీ కుటుంబానికి నియంత్రణ వాటా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థతో పాటు, గాంధీ కుటుంబానికి సన్నిహితులుగా భావించే కాంగ్రెస్ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు ఉన్నట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు సంబంధించిన లావాదేవీలు, నిధుల మళ్లింపును ధృవీకరించే పత్రాలను కూడా ఈడీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు దివంగత కాంగ్రెస్ కోశాధికారులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌లను కూడా ఈడీ గతంలో పలుమార్లు ప్రశ్నించింది. వారి వాంగ్మూలాలను కూడా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో చేర్చినట్లు భావిస్తున్నారు.

# ప్రజా ఐక్యతను రక్షించడానికి కృషి

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని సిఐటియు తీవ్రంగా ఖండించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణమైన దాడి ఉగ్రవాదం నుంచి వచ్చే నిరంతర ముప్పును, శాంతి-సామరస్యంపై దాని వినాశకరమైన ప్రభావాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోందని ఈ ప్రకటనలో సిఐటియు గుర్తు చేసింది. పర్యాటకులపై దాడి కారణంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన అనేక మంది శ్రామిక ప్రజల జీవనోపాధి నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దు:ఖ సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలకు సిఐటియు సంఘీభావం ప్రకటించింది. భయంకరమైన, అనాగరిక నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. దాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉన్న జమ్మూకాశ్మీర్‌కు చెందిన విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులపై విభజన శక్తులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలపై సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదుల హింసను కాశ్మీర్ సమాజం ఏకగ్రీవంగా




ఖండించినా వారిని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గపు ప్రచారం జరుగుతుందని సిఐటియు తెలిపింది.

# కొండపి వైసిపి పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు దక్కదా?

## అభ్యర్థి విజయం కోసం ఎన్నికల్లో ప్రచారం చేస్తే పట్టించుకోరా?

## ప్రతి గ్రామములో కార్యకర్తలను గుర్తించకపోవడం మంచి పద్ధతేనా?

## వైసిపి పార్టీ సీనియర్ లీడర్ ఆర్ఎంపీ డాక్టర్ ద్రోణాదుల సింగయ్య.





సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో గడచిన శాసనసభలిసార్వత్రిక ఎన్నికల్లో, డాక్టర్ ఆదిమూలపు సురేష్, అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పగలు రాత్రి తేడా లేకుండా, తమ విజయం కోసం కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో ఓటర్లతో, మమేకమై నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో, విస్తృతంగా సుడిగాలి పర్యటన చేసి, పార్టీ కోసం కష్టపడి అన్ని వర్గాల ప్రజలను కార్యకర్తలను నాయకులను కలిసి, డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం, మనమంతా ఏకమై గెలిపించుకోవాలని, కృత నిశ్చయముతో, కార్యకర్తలను వెంటబెట్టుకొని, సుడిగాలి పర్యటన చేసిన ద్రోణాదుల సింగయ్య సింగరాయకొండ స్థానిక ఆర్టీసీ డిపో ముందు భాగాన ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న సింగయ్య, సేవలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్నీ కావు, ఆది నుంచి సింగయ్య వారసత్వ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే, స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా వారు వైయస్సార్ అడుగుజాడల్లోనే నడిచాడు అని కార్యకర్తలు నాయకులు చెప్పుకుంటున్నారు, ఏ ఒక్కరు దగ్గర ఏ ఒక్క రూపాయి కూడా ఆశించకుండా పార్టీ కోసం పార్టీ అభ్యర్థి విజయం కోసం, కష్టపడి ఎన్నికల ప్రచారంలో తిరిగితే తన, సొంత నగదును వెచ్చించి, పార్టీ గెలుపు కోసం కష్టపడి కార్యకర్తలను వెంటబెట్టుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాంప్లెట్లను ప్రతి ఓటరుకు చూపించి, డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభ్యర్థిని గెలిపించాలని ప్రతి గడప తిరిగినాడు అని పలువురు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు, అయితే అప్పట్లో కష్టపడి పనిచేసిన డాక్టర్ ఆర్ఎంపి సింగయ్య సేవలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో దోహదపడ్డాయి ఇందులో ఎలాంటి సందేహం లేదు, కానీ సింగయ్య సేవలు పార్టీకి ఎంతో అవసరమని ఆయన ఇప్పటికే ఒంగోలు, సింగరాయకొండ పట్టణములో ఆర్ఎంపీ డాక్టర్ల బృందంతో పలుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారు అని పలువురు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు , అలాంటి వారికి గుర్తింపు ఇవ్వాల్సిన ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం ఎక్కడ ఉన్నాడు ఏం చేస్తున్నాడు చివరికి ఒక్క మాట కూడా ఆయన పట్ల పలకరించకపోవడం ఆయన పూర్తిగా స్థానిక ప్రజాప్రతినిధులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు చెప్పుకుంటున్నారు, మరొక విచిత్రం ఏమిటంటే తన సొంత గ్రామం పాకల గ్రామంలో బై ఎలక్షన్ సర్పంచి అభ్యర్థి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెందిన ఒక నాయకుడు స్వగ్రామం పాకల పార్టీకి పూర్తిస్థాయిలో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి, మరొక పార్టీకి అనుకూలంగా సహకరించడం వల్లే పాకల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చవి చూడక తప్పలేదని ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య ఆవేదన వ్యక్తం చేస్తారు, పార్టీలో ఎవరిని నమ్మాలి ఎవరిని నమ్మకూడదు, ఎవరు ఎవరితో లాలూచీపడి పాకల గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఠాన్ని మరో పార్టీకి కట్టబెట్టడం వెనక ఆంతర్యం ఏమిటని ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు, వెన్నుపోటు పొడిచిన వారికి పార్టీలో ప్రత్యేక స్థానం కల్పించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది మంచి పద్ధతి కాదని ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య హితవు పలుకుతున్నారు ఇప్పటికైనా, రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే, ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య లాంటి ప్రజా ఆకర్షణ కలిగిన అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అండగా ఉంటున్న ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య సేవలు రాబోయే రోజుల్లో సద్వినియోగం చేసుకుంటే ఇక్కడ పార్టీ గట్టు ఎక్కుతుందని, లేదంటే ఎవరి దారి వారు చూసుకోవచ్చని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పలువురు చెప్పుకుంటున్నారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఇప్పటికైనా కల్పిస్తే రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం చేసే వారిలో ప్రథమ నేత ఆర్ఎంపీ డాక్టర్ సింగయ్య లాంటి ప్రజా ఆకర్షణ కలిగిన, నాయకుడు లాంటి వ్యక్తి పార్టీకి ఎంతో అవసరం మరి, అలాంటి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి, పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు,

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిప్యూటీ సీఎంకు వినతి



పిఠాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నందు ఏర్పాటు చేసిన వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి నాయకులు వినతిపత్రం అందించారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఇంకా కార్మికుల సంక్షేమ పథకాలు మొదలెట్టలేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు నాయకులు తెలిపారు. తక్షణం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రమణరావు, ఆర్.వి.నరసింగరావు మాట్లాడుతూ గత వైసిపి జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని మేము అధికారంలోకి రాగానే సరిచేసి న్యాయం చేస్తామని ఇందుకు రూ. 2 కోట్ల ఆర్థిక సహకారం కార్మికులకు అందిస్తానని ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీల నాయకులు వాగ్దానాలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చి సుమారు ఏడాది గడుస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఒక్కసారి కూడా తమ సమస్య గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికుల దుర్భర పరిస్థితులు గమనించి మానవతా దృక్పథంతో భవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విస్తృత పోరాటాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బుల్లిరాణి, రాష్ట్ర కోశాధికారి కెవి.గోపాలరావు, జిల్లా అధ్యక, కార్యదర్శులు చెక్కల రాజ్ కుమార్, రొంగల ఈశ్వరరావు, కరణం విశ్వనాథం, దేగల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మండపేటలో ముస్లిం లు శాంతి ర్యాలి

మండపేట :నివాస్ న్యూస్ ప్రతినిధిభారతీయ ముస్లిం లు అందరి లోనూ అణువణువునా భారతీయత నిండి ఉందని, ఇక్కడి ముస్లింలను ఉగ్రవాదులతో ముడి పెట్టి చూడవద్దని మండపేట పట్టణ ముస్లిం లు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనలు అనంతరం ముస్లిం ప్రతినిధులంతా శాంతి ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ నాయకులు ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ ఇస్లాం మారణకాండ కు పూర్తి వ్యతిరేకమన్నారు. పహల్గావ్ ఘటనకు పాల్పడిన వారిని అల్లా క్షమించడన్నారు. ఘటనలో మృతులకు అశ్రునివాంజలి ఘటించారు. తమకు దేశం మాత్రమే ముఖ్యమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని మసీదుల అధ్యక్షులు అల్తాఫ్, ఫారుఖ్ అలి, మౌలాలీ, అర్షి, జమాఅతె ఇస్లామీ జిల్లా అధ్యక్షులు అమిర్, షరీఫ్, ఏపిజె చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మౌలానా, కరీం, హుస్సేన్, షహిద్, కమాల్, మస్జిద్ కమీటి సభ్యులు, జమాత్ ఇస్లామీ సభ్యులు ఆధిక సంఖ్యలో హిందు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.



# నివాస్ న్యూస్ సినిమా

# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.